ఎల్లమ్మ దేవాలయంలో పూజల అనంతరం నామినేషన్‌ను సతీశ్‌కుమార్ అందజేస్తున్న పూజారులు

ర్యాలీలో మహిళలు, యువతులతో కలిసి పాల్గొన్న డాక్టర్ పూజిత

హుస్నాబాద్ గులాబీమయం

- అట్టహాసంగా నామినేషన్ వేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హాజరైన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి

హుస్నాబాద్, నవంబర్ 8 : హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ నామినేషన్ కార్యక్రమం బుధవారం అట్టాహాసంగా జరిగింది. ఉదయం తన స్వగ్రామంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం హుస్నాబాద్ లోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో సతీమణి డాక్టర్ షమిత, తల్లి సరోజినీదేవి, కుమారుడు ఇంద్రనీల్ బాబు, కుటుంబ సభ్యులు, బంధువులు, ముఖ్య నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చెంతన పెట్టిన నామినేషన్ పత్రాలను పూజల అనంతరం పూజారులు ఎమ్మెల్యే చేతికి అందించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో తన తండ్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఏడు మండలాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తరలివచ్చారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీచౌక్, మల్లెచెట్టు చౌరస్తా, మెయిన్‌రోడ్డు ద్వారా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్ర శ్రీహరి, యూత్ నాయకుడు వొడితెల ఇంద్రనీల్‌బాబు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. డప్పుల చప్పుళ్లు, మహిళల నృత్యాలు, జై తెలంగాణ, జై కేసీఆర్, జై సతీశన్న నినాదాలతో హుస్నాబాద్ పట్టణ మార్మోగింది. మధ్యాహ్నం 12.30గంటలకు ఐవోసీ భవనంలోని ఆర్వో కార్యాలయంలో ఎమ్మెల్యే తన నామినేషన్‌ను దాఖలు చేశారు. కార్యక్రమంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తన తండ్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

తండ్రి విజయం కోసం కూతురు ప్రచారం

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కూతురు డాక్టర్ పూజిత నామినేషన్ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తండ్రి నామినేషన్ కార్యక్రమానికి హాజరై ర్యాలీలో పాల్గొని యువతులు, మహిళల్లో ఉత్సాహాన్ని నింపారు. మహిళలతో కలిసి నృత్యం చేశారు. సతీశ్‌కుమార్ తల్లి సరోజినీదేవి సైతం మహిళలతో కలిసి నృత్యం చేశారు. కుమారుడు ఇంద్రనీల్‌బాబు కూడా యువతతో కలిసి నడుస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.

బెజ్జంకి : ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ నిర్మల, జడ్పీటీసీ కవిత

అక్కన్నపేట: మసిరెడ్డితండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ జడ్పీటీసీ మాలోత్ నాయక్

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 8: హుస్నాబాద్, మానకొండూర్ నియోజవర్గాలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్, మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అక్కన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. **–నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 8**

అక్కన్నపేట: మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్లింల ప్రార్థనలు

హుస్నాబాద్, నవంబర్ 8 : ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ బుధవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు చేసి సతీశ్‌కుమార్‌ను అల్లా ఆశీర్వదించేలా వేడుకున్నారు. అంతకుముందు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కరపత్రాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, ముస్లిం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జామా మసీదు అధ్యక్షుడు ఎండీ బాషుమియా, ఆలంగీర్ మసీద్ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, ముస్లిం పెద్దలు ఎండీ మన్నన్ సుదర్ ఖాజీ, ఎమ్మెస్ అలీ, ఎండీ నయీమ్, రుహుల్ అమీన్, మహ్మద్ బారీ, యూసూఫ్ పాల్గొన్నారు.

ప్రార్థన చేస్తున్న ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు

బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి హరీశ్‌రావు

బీఆర్ఎస్‌లో చేరికల జోష్

సిద్దిపేట, నవంబర్ 8 : ఐదేండ్లపాటు సిద్దిపేట అభివృద్ధిపై మీ ముందు పరీక్ష రాసిన.. ఆ మార్కులు వేసే నిర్ణయం మీపైనే ఉందని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని తన నివాసంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గాడిపల్లి అరుణారెడ్డి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ బండి సుగుణ, జిల్లా నాయకురాళ్లు కనకమ్మ, ఇంద్ర, యాదమ్మ చేరారు.

న్యాయ సేవా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

-హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని

హుస్నాబాద్, నవంబర్ 8 : ఈ నెల 9న న్యాయ సేవా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని కోరారు. బుధవారం హుస్నాబాద్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయసేవా దినోత్సవం సందర్భంగా రూ.4లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ, లైంగిక వేధింపులకు గురైన బాలికలకు ఉచిత న్యాయం అందించడం, బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరిగే అఘాయిత్యాలను అడ్డుకట్ట వేసే చట్టాలపై అవగాహన నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన డీఈవో

అక్కన్నపేట, నవంబర్ 8 : మండలంలోని కేశవాపూర్, మంచినీళ్లబండ, యాటకార్లపల్లి, టేకుల్‌తండా, మల్లంపల్లి, మోత్కులపల్లి, కట్కూరు, గుబ్బడి, గొల్లకుంట గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను బుధవారం డీఈవో శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. నేటి నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ పాస్ట్ ప్రారంభించి, అమలు చేయాలని అదేశించారు. అనంతరం కేశవాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉన్నతి ప్రోగ్రాం, టీఎల్ఎం, ఎఫ్ఎల్ ఎన్ పై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవో నర్సింహరెడ్డి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్, నవంబర్ 8 : సీసీఐ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సుజన్‌బాబు కోరారు. బుధవారం మండలంలోని మీర్జాపూర్ గ్రామ శివారులోని ఆర్‌కే జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ.7,020 మద్దతు ధర చెల్లిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మిల్లు యజమానులు శ్రీనివాస్, తాటిపెల్లి శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది సంపత్ పాల్గొన్నారు.

పెరుకమండలో ప్రారంభం

బెజ్జంకి, నవంబర్ 8 : మండలంలోని పెరుకమండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అధికారులు ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో సంతోష్, ఎపీఎం నర్సయ్య, ఏఈవో శ్వేత, సీసీ సారయ్య, రైతులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని తగ్గించేందుకు సహకరించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 8 :కాలుష్యాన్ని పెంచేవాటికి దూరంగా ఉండి వాతావరణ సమత్యులం దెబ్బతినకుండా ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛ దీపావళి, శుభ దీపావళి పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎల్లం, జూనియర్ అసిస్టెంట్ శంకర్ ఆయా వ్యాపారుల దుకాణాల ఎదుట సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో జరుగుతున్న అనర్థాలను వివరించారు. కాలుష్యాన్ని పెంచేవాటికి దూరంగా ఉండి భవిష్యత్ తరాలకు పర్యావరణ సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని వారు చెప్పారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవి కుమార్, వార్డు అధికారులు మమత, వెంకటేశ్, సువార్త, మమత, జయశ్రీ, కల్యాణి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్లు సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.